ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 11
సంచిక : 71
పేజీలు : 3

గురువారం, అక్టోబర్ 16, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## నదీ జలాల వాటాలో రాజీ ప్రసక్తే లేదు

### -మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 15,కోదాడ :** కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రలో బీజేపీ, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వాలు ఉన్నప్పటికీ నది జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ కాశీనాదం ఫంక్షన్ హాల్‌లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని, ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపును కూడా తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

మిగతా 3లో

## ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి -సిసిఐకి పత్తి విక్రయించడం ద్వారా మద్దతు ధర



**టీ మీడియా, అక్టోబర్ 15 ,ఖమ్మం**

జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పంటలకు సంబంధించిన మద్దతు ధరలను ప్రకటించిందని అన్నారు. ప్రతి క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలతో పాటు 500 బోనస్, సాధారణ రకం ధాన్యానికి 2369, పత్తి (పొడవు గింజ) 8110, పత్తి (మధ్యస్థ గింజ) 7710 రూపాయలు, మొక్కజొన్నకు 2400 రూపాయలు, కందులకు 8 వేలు, పెసలకు 8768, వేరుశనగ కాయలకు 7263, మినుములు 7800 రూపాయలకు, పొద్దు తిరుగుడుకు 7721, సోయాబీన్ కు 5328, నువ్వులకు 9846, సజ్జలు 2775, రాగులకు 4886 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని అన్నారు. రైతులు స్థానిక మార్కెట్ యార్డులో తమ పంటను కనీస మద్దతు ధరకు విక్రయించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని, సన్న రకం ధాన్యం కు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాలని అన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని పత్తి విక్రయానికి నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలి

### అధికారులతో సమీక్షలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా, అక్టోబర్ 15 ,ఖమ్మం:** క్రొత్తగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు, ఉన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రోడ్ల నిర్వహణపై రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల వర్షాలకు రహదారులు చాలా చోట్ల దెబ్బతిన్నాయని అన్నారు. దెబ్బతిన్న రోడ్ల గుంతలు, చిన్న చిన్న మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ప్రవేశం వద్ద నలువైపులా జిల్లాకు సంబంధించి నామ బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రం ప్రవేశం వద్ద రోడ్లు దెబ్బతిని ఉన్నాయని, నగర పరిధిలోని రోడ్ల నిర్వహణ నగరపాలక సంస్థ చేపడుతుండగా, ప్రారంభం వద్ద సంబంధిత శాఖలు రోడ్ల నిర్వహణ చేయాలని కలెక్టర్ అన్నారు. నగర ప్రవేశం వద్ద గ్రీనరీతో సుందరీకరణ పనులు చేయాలని అన్నారు. జిల్లాలో రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు, నూతన రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనుమతికి సమర్పించిన ప్రతిపాదనల స్థితిని తెలుసుకొని, అనుమతి పొందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రహదారి భద్రత అధికారులుగా మనపై ఉందని కలెక్టర్ అన్నారు. బైపాస్ బ్రిడ్జి వెడల్పుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అల్లిపురం, వెలుగుమట్ల తదితర ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మంజూరయిన రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ లు పవార్, తానేశ్వర్, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డుకట్ట వేస్తున్న కేంద్రం

**17న చలో రాజ్ భవన్ ముట్టడి.**
**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**




**టీ మీడియా, అక్టోబర్ 15, ఖమ్మం:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పై కేంద్రం రాజకీయ ఆటలు ఆడుతుందని, సామాజిక న్యాయం కోసం, పేద, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అవసరమైన ఈ రిజర్వేషన్లను అడ్డుకోవడం బీజేపీ ప్రభుత్వం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు విమర్శించారు. బుధవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని, నున్నా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ లకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బిజెపియతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడే ప్రయత్నాలను సిపిఎం గట్టిగా ఎదుర్కొంటుందని తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఉద్యమాలను చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పార్టీ యంత్రాంగం సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అక్టోబర్ 17న చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, బండి పద్మ మరియు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




జర్నలిజం ఉచిత శిక్షణ

టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.

సిలబస్ : సమాచర సేకరణ, వార్త రచన, పని పద్ధతులు

కనీస విద్యార్హత ఇంటర్ :

ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.

నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.

ఇట్లు
టీ మీడియా కుటుంబం

# పత్తి రైతులను ఆదుకునేందుకు చర్యలు

**-సిసిఐ కేంద్రాలను ప్రారంభించండి**

**-రైతు సంఘం డిమాండ్**

**టీ మీడియా, అక్టోబర్ 15, ఖమ్మం :** పత్తి రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ ఏడాది మునుపెన్నడు లేని రీతిలో నష్టపోయారని తెలిపారు. రైతు సంఘం సమావేశం బుధవారం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ ఈ ఏడాది అతివృష్టి కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎకరాకు క్వింటా, రెండు క్వింటాళ్లకు - మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. కనీస పెట్టుబడులు రావని వచ్చిన పత్తి కూడా వర్షాలు పడుతుండడంతో అంత నాణ్యతగా లేదని గోవిందరావు తెలిపారు. పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పరిహారాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలను సిసిఐ - ఆధ్వర్యంలో ప్రారంభించాలని ఆయన సూచించారు. క్వింటాకు రూ.10071 చొప్పున కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ -రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుందని ఆయన ఆరోపించారు. కలిసిరాని ప్రకృతి, ఆదుకోని ప్రభుత్వాల మధ్య వ్యవసాయ రంగం రోజు రోజుకు - సంక్షోభంలోకి కూరుకుపోతుందని దీనిని కాపాడేందుకు వ్యవసాయ రంగ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## ఎర్రబోడులో కాంగ్రెస్ కార్యకర్త మృతి

**టీ మీడియా, అక్టోబర్ 15, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలంలో ఎర్రబోడులో కాంగ్రెస్ కార్యకర్త భూక్యా లాలు(53) బుధవారం మృతి చెందాడు. కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్న లాలు పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ లు సందర్శించి కాంగ్రెస్ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీని అంటి పెట్టుకోని పని చేసిన నికార్సైన కార్యకర్త లాలు అని వారు కొనియాడారు.






## బిసి జెఎసి చేపట్టిన బంద్ కు సిపిఐ మద్దతు

**టి మీడియా, అక్టోబర్ 15,పినపాక ప్రతినిధి:** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'(బిసి జెఎసి) ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త 'బంద్ ఫర్ జస్టిస్' కు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొంటామని పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారంఅశ్వాపురం మండల కేంద్రంలో ఈనపల్లి పవన్ సాయి అధ్యక్షతన జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయనమాట్లాడుతూ, బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ మండల సహాయ కార్యదర్శులు, మేలపురం సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, మల్లబోయిన లింగయ్య, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కనపల్లి నాగేంద్రబాబు, ఇరుగు శ్రీకాంత్, కొత్తపల్లి సత్యనారాయణ, సబ్కా పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-ఎమ్మెల్యే మందుల సామేల్**

**టీ మీడియా, అక్టోబర్ 15,శాలిగౌరారం :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు, తుడిమిడి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాలూరి మురళి, తాసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏటీఎం శంకర్, ఏఎంసి వైస్ చైర్మన్ నరసింహ, నాయకులు కందాల సమరంరెడ్డి, అన్నేబోయిన సుధాకర్, ఎర్ర చైతన్య, రాజు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థి తల్లిదండ్రులకు సన్మానం.

**టి మీడియా, అక్టోబర్ 15,చింతూరు:**

శ్రీ భాస్కర విద్యాదానికేతన్ పూర్వ విద్యార్థి గుండిపోగు సంతోష్ కి ఎంబీబీఎస్ సీట్ వచ్చిన సందర్భంగా వారి తల్లితండ్రులనీ సంతోష్ ను భాస్కరా విద్యానికేతన్ ప్రిన్సిపాల్ సిబ్బంది బుధవారం సన్మానం చేశారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు వారి యొక్క లక్ష్యాల కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపెట్టి వారి యొక్క కలలను సాకారం చేసుకుంటారని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన రాంబాబు మాట్లాడుతూ పిల్లలకు భవిష్యత్తులో ఏ విధంగా చదివితే వారి యొక్క లక్ష్యాలను చేరుకొనడానికి దిశా నిర్దేశం చేస్తూ విద్య యొక్క ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పిల్లలకు అమూల్యమైన సందేశం ఇచ్చారు . పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## మేక సృజనని అభినందించిన పుర ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్

**టి మీడియా, అక్టోబర్ 15,బూర్గంపాడు:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఎస్సీ కాలనీకి చెందిన మేక పున్నం కుమార్తె మేక సృజన తెలంగాణ రాష్ట్ర మహిళా ఫుట్బాల్ జట్టుకి ఎంపిక కావటం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ తెలిపారు.సృజననివారిబంధువులను పాకాల దుర్గా ప్రసాద్ ఆహ్వానించి శాలువాకప్పిసత్కరించారు.చదువుకున్న, టాలెంట్ ఉన్న వారిని ప్రోత్సహించాలని అప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చాలా సంతోషంగా ఉందని వారి కుటుంబ సభ్యులను కూడా అభినందించారు.సృజన అంచలంచలుగా ఎదగాలని ఆశీర్వదించారు.

## పంచారామాలకు ప్రత్యేక బస్సులు

**-డీఎం రాజ్యలక్ష్మీ**

**టీ మీడియా, అక్టోబర్ 15,కొత్తగూడెం :** కార్తీకమాసాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం కోసం పంచారామాలకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మీ బుధవారం తెలిపారు. కొత్తగూడెం నుండి పంచారామాలైనా అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోటకు సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 26వ తేదీ రాత్రి 8 గంటలకు పాల్వంచ నుండి కొత్తగూడెంకు బస్సులు బయల్దేరుతాయని, పెద్దలకు రూ.2,050, పిల్లలకు రూ.1,050 గా నిర్ణయించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలకు 9010374644 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చన్నారు





## టి మీడియా కథనానికి స్పందన

**కాలనీ పాఠశాలను ఏం ఈ ఓ సందర్శన**

**టి మీడియా, అక్టోబర్ 15, పినపాక** :టీ మీడియా లో పాఠశాలలో ఆయా దాదాగిరి అనే శీర్షికన వచ్చిన వార్త కు స్పందన గా పినపాక ఎం ఈ ఒ నాగయ్య ఎల్చిరెడ్డి పల్లి ఎస్ టి కాలనీ పాఠశాలని సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు, ఇక నుండి అయినా మంచిగా మెనూ ప్రకారం వంటలు వండాలి అని ప్రతీ వారం మూడు గుడ్లు వడ్డించాలి అని మధ్యాహ్నం భోజనం వండే ఆయాని ఆదేశించారు అదే విధంగా ఉపాధ్యాయులు రోజు భోజనం యొక్క ఫోటో లు తనకి పెట్టాలని, ఉపాధ్యాయినిలు సక్రమంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.




## జాతీయ స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ఎంపిక

**-చిన్నారి వీక్షకు పతకాల పంట**



**టీ మీడియా, అక్టోబర్ 15 ,ఖమ్మం :**స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థిని పసుపులేటి వీక్ష జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసింది. పాఠశాల చిన్నారి వీక్ష హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో రెండు విభాగాలలో పతకాలను సొంతం చేసుకుంది. 400 మీటర్ల రోలర్ స్కేటింగ్ లో సిల్వర్ మెడల్, మరో విభాగం 600 మీటర్ల స్కేటింగ్లో మరో సిల్వర్ మెడల్ ను సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో 600 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్ల స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. పలు విభాగాలలో రోలర్ స్కేటింగ్ లో వరుసగా పతకాల పంట పండించిన చిన్నారి పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సాంప్రదాయ అంశాలలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అందువలన పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ,రాష్ట్ర ,జిల్లా స్థాయి పోటీలలో నైపుణ్యాలను ప్రదర్శించి బహుమతులను పొందుతున్నారని తెలిపారు. చిన్నారి పసుపులేటి వీక్ష జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పసుపులేటి వీక్ష ను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.



## ముదిగొండ మండల పరిధిలోని...

# రైతులకి వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి



**టి మీడియా, అక్టోబర్ 15,ముదిగొండ**

:మండల పరిధిలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025- 26 కింద ముదిగొండ మండలానికి (1) మ్యానువల్ స్ప్రేయర్లు -230, (2) పవర్ స్ప్రేయర్లు -32, (3) పవర్ టిల్లర్లు -1, (4) బ్రష్ కట్టర్లు -2, (5) పవర్ ఫీడర్ -1 వీటికి గాను ఈ నెల 17వ తారీఖు నుంచి 24వ తారీఖు వరకు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు స్వీకరించబడును చిన్న సన్న కారు మరియు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడును దీనికి కావలసిన పత్రాలు (1 ) ఆధార్ కార్డు జిరాక్స్ - 3, (2) పట్టాదారు పాస్ బుక్ - 3 (3) రైతు పాస్ ఫోటోలు - 3తీసుకొని రాగలరని వ్యవసాయ శాఖ అధికారి ఎస్.సరిత తెలియజేశారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా, అక్టోబర్ 15, పినపాక ప్రతినిధి:**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 13 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను బుధవారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఏ ఈ వేణుగోపాల్ , హౌసింగ్ ఏ ఈ వినీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్ ఉపేందర్ కి ఆర్థిక సహాయం

**ఫోటోలు , వీడియో గ్రాఫర్ అసోసియేషన్**

**టీ మీడియా అక్టోబర్ 15 ముదిగొండ:**

మండలానికి చెందిన ఫోటో , వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు న్యూ లక్ష్మీపురం పల్లెపొంగు ఉపేందర్ ఆరోగ్య సమస్యల కారణంగా (షుగర్ సమస్య) తన వృత్తిని కొనసాగించలేకపోతున్నారు.ఈ సందర్భంలో, ఉపేందర్ కి ఆర్థిక సాయం రూపంలో ?16,000/- ముదిగొండ మండల ఫోటోలు %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరపున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు, ఖమ్మం టౌన్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్, అలాగే ముదిగొండ మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్ మిత్రులు సహాయం చేశారు. సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు కోశాధికారి మేకపోతుల చందు ఉపాధ్యక్షులు తలారి కాంతారావు, తలారి ప్రకాష్ గౌరవ సలహాదారుడు: షేక్ సైదులు.తోటి ఫోటోగ్రాఫర్: అశోక్ పొడుగు.మరియు అనేక మంది ఫోటో %డ% వీడియో గ్రాఫర్ మిత్రులు ముదిగొండ మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరైన, సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**టీ మీడియా అక్టోబర్ 15 కామేపల్లి:**కామేపల్లి మండలంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందించనున్నట్లు పశు వైద్యాధికారి డాక్టర్ నాగులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి నవంబర్ 14 వరకు మండలంలోని , అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం నాడు మండలం లోని గోపాలపురం మరియు రామకృష్ణాపురం గ్రామాల్లో పశువులకు టీకాలు వేయడం జరిగిందని రేపు హరిచంద్రపురం మరియు కొరతండ తండ గ్రామాల్లో ఈ అవకాశాన్ని పశు సంపద కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బాబు, శిరీష ,వంచి ధర్మ,జాని లక్ష్మయ్య పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థినికి బంగారు పతకం



**టీ మీడియా, అక్టోబర్ 15 ,ఖమ్మం:**

రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో తమ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థిని గణేష్ హాలయ బంగారు పతకం సాధించిందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన పోటీలలో వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులందరిలో అద్భుత ప్రదర్శనకు గాను బంగారు పతకం అందుకుందని, వచ్చే నెలలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హాలయను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించారు.అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి మట్లాడుతూ తాము విద్యతో పాటు తమ కళాశాల విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం నుండే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి నైపుణ్యాలకు అనుగుణంగ కావలసిన పరికరాలను యాజమాన్యం తరుపున అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతరం కేవలం విద్య పట్లనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యమాలలో కూడా భాగస్వామ్యం కావడం వల్ల వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని కళాశాల తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాఅయిష్టాలను గ్రహించి వారిలో దాగి ఉన్న కళలను ప్రోత్సహించాలని తద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులను అందించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**డీఓడబ్ల్యు స్వర్ణ లత లెనినా**

**టీ మీడియా, అక్టోబర్ 15, అశ్వారావుపేట:** పోషకాహారం తో నే సంపూర్ణ ఆరోగ్యం వస్తుంది అని, పోషకవిలువలు పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించడం అంగన్వాడీ సిబ్బంది కర్తవ్యం అని డీఓడబ్ల్యు స్వర్ణ లత లెనిన్ అన్నారు. పోషణ మాసం కార్యక్రమం లో భాగం గా బుధవారం అశ్వారావుపేట లోని రైతు వేదికలో ప్రాజెక్ట్ స్థాయిలో సీడీపీఓ ముత్తమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఓడబ్ల్యు స్వర్ణ లత లెనిన్ మాట్లాడారు. లబ్ధిదారులకు మంచి పోషణ అందించాలి అని,వారికి, వారి కుటుంబ సభ్యులకి పోషకాహారం పై ఈ పోషణ మాసం లో పూర్తి అవగాహన కలిగించడం ఆనందంగా ఉందని అన్నారు.ప్ రతి రోజు వారి ఆహారం లో పోషకాలు ఉండేలా ప్రతి టీచర్ శ్రద్ధ తీసుకోవాలి అని తెలిపారు.వినాయక పురం పీహెచ్సీ ఎంఓ డాక్టర్ రామదాసు మాట్లాడుతూ .. ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, పోషకాహారం లోపం ఉన్న పిల్లలని ఎన్ఆర్సీ కి పంపే విధం గా శ్రద్ధ తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్య కార్యక్రమంలో ఆత్మ %-% బీఎఫ్ఏసీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు,సీడీపీఓ ముత్తమ్మ,ఏసీడీపీఓ అలేఖ్య,ఎంపీడీఓ అప్పారావు,తహశీల్దార్ సీహెచ్వీ రామక్రిష్ణ,వినాయక పురం పీహెచ్ సీ ఎంఓ డాక్టర్ రామదాసు, సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, పద్మావతి, రమాదేవి పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**-ఎస్ రమేష్, డిజిఎం (పర్సనల్)**



**టి మీడియా, అక్టోబర్ 15,పినపాక ప్రతినిధి:**

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పివి కాలనీలో మహిళలకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఏర్పాటుచేసిన టైలరింగ్, కంప్యూటర్ డిటిపి, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్/జ్యూట్ బంజారా బ్యాగ్స్, ఫోటోషాప్, మల్టీ మీడియా లో ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీజీఎం ( పర్సనల్) ఎస్ రమేష్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ అనంతరం అభ్యర్థులకు హైదరాబాదులోని ఖాదీ ఉద్యోగ్ మహా విద్యాలయ ం వారిచే సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, గతంలో శిక్షణ పొందినవారు సొంత యూనిట్లు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారని, ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ఈనెల 30వ తారీఖు లోగా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

## నదీ జలాల వాటాలో రాజీ ప్రసక్తే లేదు

ట్రిబ్యునల్కు హాజరైన తొలి మంత్రి తానేనన్నా ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం రికార్డు సృష్టించిందని తెలిపారు. సూర్యాపేట జిల్లాకు దేవాదుల నుండి నీటిని రప్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. కృష్ణ జలాల వివాదంపై ట్రిబ్యునల్తో పాటు సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐసిసి పరిశీలకుడు సారత్ రౌత్, ఎమ్మెల్యే పద్మావతి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, పీసీసీ డెలిగేట్లు లక్ష్మీనారాయణ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, రెండు నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తుల నుండి గంజాయి స్వాధీనం అరెస్ట్

**టీ మీడియా అక్టోబర్ 15 కామేపల్లి:**కామేపల్లి మండలంలోని ఇద్దరు వ్యక్తులు నుండి ఒక కేజీ 485 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి శ్రీకాంత్ బుధవారం విలేకరులకు తెలిపారు.ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద మంగళవారం రాత్రి ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి ఒక కేజీ 485 గ్రాములు లభించిందని దీని విలువ రూ 74,250 లు ఉంటుందని వారి వద్ద పల్సర్ వాహనం,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు మండలంలోని జాస్తి పల్లి గ్రామానికి చెందిన పల్లపు వేణు ముచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ యాసిన్ గా గుర్తించి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వివరించారు. వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభి అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని వస్తున్నారని వివరించారు. కారేపల్లి రూరల్ సిఐ తిరుపతిరెడ్డి సూచన మేరకు వారిపై కేసు నమోదు చేసి ఖమ్మం రిమాండ్ కు తరలించినట్లు. అభి అనే వ్యక్తి పరారీ లో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.



## కారేపల్లి కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి

**టీ మీడియా, అక్టోబర్ 15, సింగరేణి (కారేపల్లి):**

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుధారాణి, శ్రీనివాసు, శేషు ప్రసాద్లు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో సరికొత్త అవిష్కరణలకు మార్గం చూపారని కొనియాడారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అంటూ అబ్దుల్ కలాం నేటి యువతలో స్ఫూర్తి నింపారన్నారు. ఆయన స్ఫూర్తితో యువత దేశానికి సరి కొత్త అవిష్కరణలకు పూనుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు దుర్గాప్రసాద్, యాకయ్య, ఓరుగంటి వనిత, పాష తదితరులు పాల్గొన్నారు.

